## మంత్రి అంజాద్‌బాషా వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి..

### టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసరెడ్డి



కడప వైద్యవిభాగం, జనవరి 7, ప్రభాతవార్త:

గత ప్రభుత్వం ఫాతిమా కాలేజీ విద్యార్థులకు అన్యాయం చేశారని మాట్లాడడం సిగ్గుచేటని అంజాద్‌బాషాను టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసరెడ్డి అన్నారు. ఫాతిమా కాలేజీ విద్యార్థులకు అండగా నిలిచింది. తెదేపా ప్రభుత్వమని గుర్తుచేశారు. 2018లో సీటు కోల్పోయిన విద్యార్థులకు గత సీఎం చంద్రబాబు దగ్గరకు తీసుకెళ్లి ఒప్పించింది నేనే అన్నారు. మైనార్టీ ప్రజలకు అన్ని విధాలుగా అన్యాయం చేసిన మంత్రి అంజాద్‌బాషా కాదా అని ప్రశ్నించారు. నిన్ను గెలిపించినందుకు మైనార్టీ ప్రజలు బాధపడుతున్నారన్నారు. ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని ఆయన హితవు పలికారు.


# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఆదివారం 08 జనవరి 2023


## గెస్ట్ హౌస్ పనులు పరిశీలించిన కలెక్టర్ గిరీషా పిఎస్



రాయచోటి.జనవరి 07 ప్రభాతవార్త

రాయచోటి పట్టణం గెస్ట్ హౌస్ నిర్మాణ పనులు, ముందు భాగంలో మట్టి చదును తదితర పనులలో వేగం పెంచాలని అధికారులను కలెక్టర్ గిరీషా పిఎస్ ఆదేశించారు. శనివారం రాయచోటి సాయి ఇన్‌స్టిట్యూట్ ఎదురుగా నిర్మిస్తున్న గెస్ట్ హౌస్ నిర్మాణం పనులను సంబందిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా గెస్ట్ హౌస్ నిర్మాణ పనులును వేగవంతం చేయాలని, త్వరగా అందుబాటులోకి తేవాలన్నారు. గెస్ట్ హౌస్ వచ్చేందుకు చురుగ్గా జరుగుతున్న రోడ్డ పనులు పరిశీలించి రోడ్డు పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని మున్సిపల్ కమీషనర్‌కు కలెక్టర్ సూచించారచు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమీషనర్ రాంబాబు, ఆర్అండ్‌బి డిఇ సరేష్‌నాయక్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# పంచాయతీ నిధులు పక్కదారి !

## -కేంద్ర మార్గదర్శకాలకు విరుద్దం!! -ఉత్సవ విగ్రహాలలా సర్పంచ్‌లు!!!

రాయచోటి.జనవరి 07 ప్రభాతవార్త

ఒకప్పుడు అటు అధికారాలపరంగా ఇటు నిధుల పరంగా సర్పంచ్ల పంచాయతీలు ఓ వెలుగు వెలిగాయి. అమలవుతున్న కార్యక్రమాల దా ్వరా అద్భుత పాలనతో భేష్ అనిపించుకున ్న వారెందరో ఉన్నారు. అయితే ప్రస్తుతం అటు విధులు ఇటు నిధులు లేక పంచా యతీలు నిర్వీర్యం అవుతున్నాయి. ప్రజాస్వామ్య వ్యవస్థకు మూల స్థంబాలయిన స్థానిక సంస్థల ప్రతినిధులు పరిస్థితి అందుకు అద్దం పడుతున్నది. పంచాయతీలకు నిధులు విధులు ఇస్తాం చట్టాలు తె చ్చాం తెస్తున్నాం స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి పాలకులు ప్రక టనల మీద ప్రకటనలు గుప్పిస్తూనే ఉన్నారు. కొత్త అధికారుల మా ట దేవుడు ఎరుగు ఉన్న అధికారాలకే ఎసరు పెడుతున్నారు. రాజ్యాంగం కల్పించిన 29 అధికరణలో కేవలం 13 మాత్రమే ఇచ్చా రు. ఆ 13 కూడా అధిక శాతం కాగితాలకే పరిమితం చేశారు. 19 94 మే 30 తేదీ నుంచి రాష్ట్రంలో ఐదు అంచల విధానం ప్రవేశ`బెట్టారు. ఎంపిటిసి జడ్పిటిసి లంటూ కొత్త పదవులు సృష్టించారు. అయితే వీరు ఎవరికి ప్రాతినిత్యం ఇస్తారో అసలు వారు ఏం చేయాలో ప్రజలకే కాదు ఇప్పటికి వారికి తెలియకుండా పోయింది. మరో ప్రక్క విద్యా కమిటీలు, సాగునీటి సంఘాలు, తదితర కమిటీ ల తో పంచాయతీలకు సమాంతరంగా ఏర్పాటు చేసి సర్పంచ్‌లను ఉత్సవ విగ్రహాలుగా మార్చారు. గ్రామాభివృద్ధికి శక్తి వంచన లేకుం డా కృషి చేయాలని తపనతో వచ్చిన సర్పంచ్‌లుగా ఎన్నికైన ఎందరో విద్యావంతులైన యువతి యువకులు క్షేత్రస్థాయిలో పరిస్థితులు చూసి నిరుత్సాహంతో నీరుగారి పోతున్నారు. కేంద్ర ప్రభుత్వ సూచన మేరకు ఏటా రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల అభి వృద్ధి ప్రణాళిక తయారు చేస్తుంది. ఇందులో భాగంగా తొలుత వివి ధ శాఖల అధికారులతో పాటు గ్రామసా ్థయిలోనూ సర్పంచ్‌లు ఎంఎ ి టిసి సభ్యులకు మండల పరిషత్ కార్యాలయాల్లో శిక్షణ ఇస్తారు. ఈ ఏడాది కూడా 2023-24 ఆర్థిక సంవత్సరంలో పంచాయతీల అభి వృద్ధికి ప్రణాళిక తయారు చేసేందుకు మండల పరిషత్ కార్యాల యాల్లో



ఇచ్చారు. ప్రణాళిక రూపకల్పన కోసం శిక్షణ కార్యక్రమాలను నిర్వహించారు. ప్రస్తుతం జరిగిన ప్రణాళిక శిక్షణకు వారినుంచి ఏ మాత్రం ఆసిక్తి కనిపించకపోవడంతో ఎందుకు శిక్షణలంటూ పెదవి విరిశారు. గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమం ద్వారా వచ్చిన సమస్యల పరిష్కారానికి 20 లక్షల రూపాయలు కేటాయిస్తే ఆ నిధులను సచివాలయాల ద్వారానే ఖర్చు చేసేందుకు ప్రభుత్వం సమాయత్తమయింది. ప్రగతి పనులను కూడా సచివాలయంలు ప్రతిపాదించే పరిస్థితులు నెలకొన్నాయి. సచివాలయాల్లోని కార్యదర్శులు పంచాయతీ సభ్యులు కలిసి ప్రగతి ప్రణాళిక రూపొందించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ ప్రణాళికలోని పనులను మాత్రమే బిల్లులు చెల్లించేలా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ ప్రణాళికలోని పనులను మాత్రమే బిల్లులు చెల్లించేలా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అంటే ప్రగతి పనుల్లో పంచాయతీలకు హక్కు లేకుండా చేసింది. సర్పంచ్‌లుగా ఎన్నికయిన నాటి నుంచి గ్రామాలు ఎటువంటి అభివృద్ధి పనులు చేయలేకపోతున్నామని కనీసం ఇళ్ల ముందున్న చెత్తను ఎత్తించేందుకు కూడా పంచాయతీలకు నిధులు లేకుండా చేస్తున్నారని సర్పంచ్‌లు వాపోతున్నారు. పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా గ్రామ స్థాయిలో మీ ఇంటికి పెన్షన్ కానుక, సంపూర్ణ పోషణ, చేయూత, ఆసరా, అమ్మఒడి, గోరుముద్ద, పేదలందరికి ఇళ్లు, కాపు నేస్తం, నేతన్న నేస్తం, ఈబిసి నేస్తం, రైతు భరోసా, రైతులుకు సున్నా వడ్డి వంటి పథకాలుకు అందించే సొమ్మును లెక్క కట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఇదంతా అభివృద్దిని చెప్పేందుకు పంచాయతీ అభివృద్ధి ప్రణాళికల చేర్చుతున్నారు. పంచాయతీల పరిధిలో అంతర్గత రోడ్లు కాలువలు, వీధి లైట్లు ఏర్పాటు వంటి వాటికి స్థానికంగా వనరులు సమకూర్చుకోవాలన్న అర్థం వచ్చే రీతిలో ఉందని పలువురు సర్పంచ్‌లు పేర్కొన్నారు. సర్పంచ్‌లు విధులు నిధుల్లో కోత విధిస్తూ పంచాయతీ వ్యవస్థను ప్రభుత్వం నీరుగారుస్తోంది. గతంలో పంచాయతీ తీర్మానాలు మేరకు అభివృద్ధి పనులు చేపట్టేవారు. పల్లె ప్రగతి ప్రణాళిక నుంచి పంచాయతీలను తప్పించి వేసింది. పంచాయతీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు అందించేది. వీటితో పాటు మైనింగ్, సీనరి, తలసరి ఆదాయం, స్టాంప్ డ్యూటీ, ద్వారా పంచాయతీలు ఆదాయం సమకూరేది. గ్రామాల్లో వసూలు చేసే పన్నులతో పాటు వివిధ రకాల ఆదాయాలతో పంచాయతీలను సర్పంచ్‌లు అభివృద్ధి చేసేవారు. వైకాపా అధికారం చేపట్టిన నాటి నుంచి పంచాయతీలకు నిధులేవి రావడం లేదు. సర్పంచ్‌లు కొలువు తీరకముందే అధికారులే పంచాయతీ ప్రత్యేక అధికారులుగా వ్యవహరించేవారు. అయితే సర ్పంచ్‌లు లేరన్న కారణంతో ప్రజలు కూడా అభివృద్ధి పనులు జరగకపోయినా పట్టించుకోలేదు. పాలక మండలాలు ఏర్పాటైన తర్వాత అభివృద్ధి లేదు. పంచాయితీల పరిస్థితి మరింత దిగజారింది. 15వ ఆర్థిక సంఘం నిధులు వినియోగానికి మార్గదర్శకాలును కేంద్రం విడుదల చేసింది. జల వనరులు పెంపొందించేందుకు చెరువులు, కుంటలు అభివృద్ధి, ఇంకుడు గుంతలు ఏర్పాటు తాగునీటి పథకాలు అభివృద్ధి, పారిశుద్యం మెరుగుదల, మరుగుదొడ్ల నిరా ్మణం, తదితర పనులకు ఆర్థిక సంఘం నిధులు వినియోగంలో ప్రాధాన్యం కల్పించాలని సూచించింది. అయితే ఇందుకు విరుద్దంగా ఆర్థిక సంఘం నిదులను ప్రభుత్వం వాడేస్తున్నది. దీనిని పంచాయతీ పాలకవర్గాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. రాజ్యాంగం ప్రకారం పంచాయతీలకు అన్ని హక్కులు కల్పించాలని ఒకవైపు పోరాటం చేస్తుండగా వీటిని అమలు చేయకుండా సచివాలయాల ద్వారా ఉన్న హక్కులను ప్రభుత్వం హరించి వేస్తున్నదని పలువురు

## ప్రజారోగ్యమే ముఖ్యమంత్రి ధ్యేయం

### అర్బన్ హెల్త్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

బద్వేలు అర్బన్, జనవరి 07 ప్రభాతవార్త :

ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఆరోగ్యశ్రీ ద్వారా అనేక రకాల వ్యాధులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేపట్టేందుకు అన్ని రకాల వసతులను కలి ్పంచే విధంగా కృషి చేయడం ఎంతో సంతోషకరం అని ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా॥ సుధ అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని గుంతపల్లె జగనన్న కాలనీ వద్ద సుమారు రూ.80 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటుచేసిన అర్బన్ హెల్త్ సెంటర్‌ను ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా॥ సుధ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. ముందుగా వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్ శిలా ఫలకాన్ని ఆవిష్కరించి, అనంతరం డాక్టరు గది, జనరల్ వార్డు, ఓపి గదితో పాటు పలు వార్డులను ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా॥ సుధ మాట్లాడుతూ బద్వేలు పట్టణ పరిధిలో మూ డు అర్బన్ హెల్త్ సెంటర్లను ఇటీవల కాలంలోనే ఏర్పాటు చేయడం జరిగిందని, బద్వేలు ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడంలో వైద్యులు ఎంతగానో కృషి చేస్తు న్నారన్నారు. గతంలో సరైన ఆసుపత్రులు లేకపోవడంతో దూర ప్రాంతాలలో ఉన్న ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్ళి వేలకు వేల రూపాయలు ఖర్చు పెట్టుకోవాల్సిన పరిస్థితి ఉండేదని, వైఎస్సార్ ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి, విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. అర్బన్ హెల్త్ సెంటర్‌లో అనుభవజ్ఞులైన డాక్టర్లు అందుబాటులో ఉంటారని, ప్రజలు అవసరమైన వైద్య పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం బద్వేలు ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించే విధంగా కృషి చేయాలని డిప్యూటీ డిఎంహెచ్‌వో డా॥ చంద్రహాస రెడ్డితో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి, అడా ఛైర్మెన్ సింగసాని గురుమోహన్, స్టేట్ డైరెక్టర్ సుందరరామి రెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మెన్లు గోపాలస్వామి, సాయి కృష్ణ, మార్కెట్ యార్డు వైస్ ఛైర్మెన్ నాగం సుబ్బారెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ బోడపాడు రామసుబ్బారెడ్డి, గానుగపెంట రమేష్ బాబు, యద్దారెడ్డి, పుత్తా శ్రీరాములు, తోటా నాగేశ్వరరావు, బిజ్జం రమణ, సింగసాని శివయ్య, అర్బన్ హెల్త్ సెంటర్ డా॥ రాజేష్, డా॥ వినయ్, హెల్త్ ఎడ్యుకేటర్ వెంగయ్య, ఫార్మాసిస్టు శేఖర్, ల్యాబ్ టెక్నీషియన్ సుధాకర్, స్టాఫ్‌నర్స్ నరసింహ, ఏఎన్‌ఎంలు సుధా ధీరావతి, సంధ్య, శివకుమారి, సుబ్బనరసమ్మ, సుబ్బలక్షుమ్మ పాల్గొన్నారు.



అర్బన్ హెల్త్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా॥ సుధ.

## ప్రజల కోసమే న్యాయవిజ్ఞాన సదస్సులు

రాజంపేట అర్బన్, జనవరి 7 ప్రభాతవార్త

ప్రతి గ్రామంలోను న్యాయ విజ్ఞాన సదస్సు లు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు కనీస అవగాహన పెంపొందించేందుకే ప్రయత్నిస్తున్నామని రాజంపేట సీనియర్ సివిల్‌జడ్జి ఎన్.సరస్వతి పేర్కొన్నారు. శనివారం మండలంలోని తాళ్ల పాకలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రజలు గ్రామాల్లో న్యాయవిజ్ఞాన సదస్సును ఏర్పాటు చేసినప్పుడు కనీస హక్కులను తెలుసుకోవాలన్నారు. న్యాయస్థానాన్ని ఆశ్రయించేందుకు ఎలాంటి అవకాశాలున్నాయో తెలుసుకోవాలన్నారు. ప్రధానంగా ప్రజలు బాండ్లు రాసేటప్పుడు కనీస నిబంధనలు పాటించాలని పేర్కొన్నారు.



### లోక్‌అదాలత్‌లో జిల్లా అధనపు జడ్జి

స్థానిక కోర్టులో జాతీయ లోక్‌అదాలత్‌లో భాగంగా జిల్లా అధనపు జడ్జి ఆర్‌వివిఎస్ మురళీకృష్ణ లోక్‌అదాలత్‌ను నిర్వహించారు. వివాహ భరణానికి సంబంధించిన కేసును పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, తాళ్ల పాక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇంటిపన్ను వసూళ్లలో తప్పనిసరిగా లక్ష్యాలు సాధించాలి

### నెలాఖరు లోగా 80 శాతం వసూళ్లు చేయాలి - సచివాలయాల్లో డ్రస్‌కోడ్ అమలు చేయాలి

### - స్వీపర్లకు పంచాయతిలోనే జీతాలు - జిల్లా పంచాయతి అధికారి ధనలక్ష్మీ

రాజంపేట అర్బన్, జనవరి 7 ప్రభాతవార్త

గ్రామ పంచాయతీల్లో ఇంటి పన్ను వసూళ్లలో నూరు శాతం లక్ష్యాలను సాధించాల్సిందేనని లేదంటే చర్యలు తప్పవని జిల్లా పంచాయతి అధికారి ధనలక్ష్మీ స్పష్టం చేశారు. శనివారం రాజంపేటలో డివిజన్‌స్థాయిలో పంచాయతి కార్యదర్శులు, ఇఒపిఆర్‌డిలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటి పన్ను వసూళ్లలో నిర్లక్ష్యం సహించమన్నారు. ఎట్టి పరిస్థితుల్లోను ఈనెలాఖరులోగా 80 శాతం ఇంటిపన్ను వసూలు చేయాలన్నారు. సచివాలయాల్లో ఉద్యోగులు సమయపాలన, స్పందన కార్యక్రమం, డిజిటల్ అసిస్టెంట్‌లు, ఇతర కీలక ఉద్యోగులు సమయపాలన పాటించాలన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలు పాటించకపోతే వేటు తప్పదన్నారు. జగనన్న స్వచ్ఛ సంకల్ప కార్యక్రమంలో భాగంగా చెత్తను తప్పనిసరిగా వేర్వేరుగా సేకరించాలన్నారు. పంచాయతిల్లో స్వీపర్లకు స్థానికంగానే జీతాలు చెల్లించాలని ఆదేశించారు. ఇంటి పన్ను వసూళ్లు సక్రమంగా చేయగలిగితేనే స్వీపర్లకు జీతాలు చెల్లించడానికి అవకాశం ఉంటుందని సూచించారు. ప్రతిరోజు సాయంత్రం 3 నుంచి 5 వరకు సచివాలయాల్లో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. సమావేశంలో డిఎల్‌పిఒ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



రాజంపేటలో డివిజన్‌స్థాయి పంచాయతి కార్యదర్శుల సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న డిపిఒ ధనలక్ష్మీ

## చోరీలకు పాల్పడే అంతర్‌రాష్ట్ర దొంగ అరెస్టు

### రూ.2లక్షలు నగదు స్వాధీనం : డిఎస్పీ కేసప్ప, సిఐ మురళీక్రిష్ణ

మదనపల్లెక్రైం, జనవరి 7 ప్రభాతవార్త :

రద్దీగా ఉన్న ప్రాంతాలలో, ఏటిఎం సెంటర్లు, బ్యాంకుల వద్ద రెక్కి నిర్వహించి జనాల దృష్టి మరల్చి నగదును చోరీ చేసే అంతరాష్ట్ర దొంగను శనివారం రెండవ పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. డిఎస్పి కేశప్ప, సిఐ మురళీక్రిష్ణలు తెలిపిన వివరాల మేరకు కర్నాటక రాష్ట్రం శివమొగ్గ జిల్లా కేసాపురంభద్రావతి ప్రాంతానికి చెందిన సునీల్ అలియాస్ బాలు(29) మరికొంతమంది అనుచరులు గ్యాంగ్‌గా ఏర్పడి రద్దీగా ఉన్న ప్రాంతాల్లో బ్యాంకుల వద్ద ఏటిఎంల వద్ద ప్రజల దృష్టి మరల్చి వారి వద్ద ఉన్న డబ్బులను కాజేసే వారన్నారను. ఈ కోవలో సునీల్ అతని అనుచరులపై రాజస్థాన్, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో కేసులు నమోదైనట్లు తెలిపారు. ఈ క్రమంలో కురబలకోట మండల కేంద్రానికి చెందిన మురళి అనే రైతు బంగారు తాకట్టు పెట్టి రుణం తీసుకోవడానికి మదనపల్లె కెనరాబ్యాంకుకు గత ఏడాది ఏప్రిల్‌లో వచ్చాడు. బ్యాంకు వద్ద రెక్కినిర్వహిస్తున్న సునీల్ అతని అనుచరులు మురళీని గమనించసాగారు. ఆ రైతు బంగారు తాకట్టుపెట్టి రూ.2.5లక్షలు తీసుకొని బయటకు వచ్చేలోపు అతను బైక్‌ను పంక్చర్ చేశారు. మురళి ఆ డబ్బులను బైక్‌లో పెట్టి దాని తీసుకుంటూ పంక్చర్ షాప్‌కు వెళ్ళే క్రమంలో సునీల్, అనుచరులు ఆ రైతును మాటల్లో పెట్టి బైక్‌లో ఉన్న రూ.2.25లక్షలు తీసుకొని ఉడాయించారు. ఈ మేరకు డబ్బు పోగొట్టుకొన్న రైతు రెండవ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ అంతరాష్ట్ర ముఠా గుట్టు రట్టు అయ్యింది. ఈ కేసును చాలెంజింగ్‌గా తీసుకొన్న పోలీసులు దొంగలను పట్టుకునే పనిలో దర్యాప్తు వేగవంతం చేశారు. సిఐ మురళీక్రిష్ణ సిబ్బందితోకలసి సాంకేతికతను ఎంతో నైపుణ్యంతో ఉపయోగించి దొంగను పట్టుకొన్నారు. చోరీకి పాల్పడిన అంతర్‌రాష్ట్ర దొంగ సునీల్ స్థానిక సిటిఎం రోడ్డులోని ఎస్‌బిఐ ఏటిఎం వద్ద శుక్రవారం అనుమానంగా తచ్చాడుతూ తిరుగుతుండడంతో పోలీసులు స్టేషన్‌కు తీసుకువచ్చి విచారించడంతో నేరాల డొంక కదిలింది. ఈ మేరకు నిందితుడు నుంచి రూ.2లక్షలు రికవరి చేసినట్లు డిఎస్‌పి, సిఐలు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులు ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. దొంగలు చాలా వరకు రెక్కీలు నిర్వహించి చోరీలకు పాల్పడుతున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిఎస్‌పి కేశప్ప,సిఐ మురళీక్రిష్ణలు తెలిపారు. ఎవరైనా అనుమానితులుగా కనిపిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు. అప్రమత్తంగా ఉంటూ దొంగల బారిన పడకుండా ఉండాలని కోరారు.



అంతర్‌రాష్ట్ర దొంగ సునీల్‌ను అరెస్టు చూపుతున్న పోలీసులు, నిందితుడు నుంచి రికవరీ చేసిన రూ.2లక్షలు నగదు (ఇన్‌సెట్‌లో)

## ఆక్రమిత భూముల సర్వే వేగవంతం చేసిన అధికారులు

### - నివేదికలు సిద్ధం చేయండి : ఆర్డీవో



ఆక్రమిత భూములను సర్వే చేస్తున్న అధికారులు

ఓబులవారిపల్లె, జనవరి 7, ప్రభాతవార్త:

ఓబులవారిపల్లె మండలం పెద్దఓరంపాడు పంచాయతీలోని సర్వే నెంబర్ 2204లో దాదాపు 1100 ఎకరాలు భూమి ఉండగా అందులో 800 ఎకరాలు ఆన్‌లైన్ చేయడం జరిగిందని గతంలోని తహసీల్దార్ల నిర్వాకంతో కొందరు యథేచ్ఛగా భూములు ఆక్రమించి అనుభవిస్తున్నట్లు ఆరోపణలు రావడంతో రాజంపేట ఆర్డీవో కోదండరామిరెడ్డి చొరవ తీసుకొని భూముల సర్వేకి ఆదేశించడంతో శనివారం 500 ఎకరాలను సర్వే చేసి భూమిలో ఉన్న పంట వివరాలను సేకరించడం జరిగిందని తహసీల్దారు పీర్‌మున్నీ తెలిపారు. మంగళవారం రోజుకు భూములు సర్వే చేసి వాటి వివరాలను అర్హులెవరు? అనర్హులెవరు? ఎంత మంది భూములూక్రమించి అనుభవిస్తున్నారు? ఎవరికి రికార్డులులేవు తదితర వివరాల నివేదికలు సిద్ధం చేసి రాజంపేట ఆర్డీవోకు నివేదికలు పంపనున్నట్లు ఆమె తెలిపారు. అన్ని విధాలా భూముల వివరాలు సేకరిస్తున్నామన్నారు. ఈ సర్వేలో ఆర్ఐ సదానంద, వీఆర్వోలు శ్రీనివాసులు, మనోహర్, సర్వేయర్లు, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



బోల్తా పడిన కారు, మృతిచెందిన పవన్‌కుమార్

పులివెందుల, జనవరి 7, ప్రభాతవార్త :

పట్టణంలోని శ్రీకృష్ణ దేవాలయం సమీపంలో శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో పట్టణానికి చెందిన పవన్‌కుమార్(18) అనే యువకుడు మృతిచెందాడు. పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి.. పవన్‌కుమార్ ముగ్గురు తనస్నేహితులతో కలిసి ద్విచక్రవాహనంపై అతివేగంగా వెళ్తుండగా ప్రమాదవశాత్తు కారును ఢీకొట్టారు. బైకులో ప్రయాణిస్తున్న యువకుల్లో పవన్‌కుమార్ అక్కడికక్కడే మృతిచెందగా మిగిలిన వారికి గాయాలు తగలడంతో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంలో కారు బోల్తా పడింది.

## 9వ వార్డులో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి

ప్రొద్దుటూరు జనవరి 7, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని 9వ వార్డులో టిడిపి ఇన్చార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మన రాష్ట్రానికి కార్యక్రమం శనివారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ రెడ్డి ప్రతి గడపకు వెళ్లి వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజా వ్యతిరేక విధానాలను ఆయన ప్రజలకు వివరిం చారు. ఇంటి పన్నులు అధిక ధరలు చివరకు చెత్తపన్ను వసూలు చేస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని తిరస్కరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వా హక కార్యదర్శి వివిఎస్ ముక్తియార్ , పట్టణ అధ్యక్షులు ఇవి సుధాకర్ రెడ్డి, రాష్ట్ర రైతు ఉపాధ్యక్షుడు కసిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి, కరీముల్లా, షఫీ, మస్తాన్, సుర సుర శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన వరి నూర్పిళ్లు

### ఆశాజనకంగా దిగుబడులు



దువ్వూరు, జనవరి 7, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కేసీకెనాల్, కుందూ పరివాహక ప్రాంతాల్లో వరి నూర్పిళ్లు మొదలయ్యాయి. దిగుబడులు కూడా ఆశాజనకంగా ఉన్నాయి. గత 2 సంవత్సరాల క్రితం వరి పంట దిగుబడి రాక తెగుళ్లతో రైతులు నష్టపోయారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో వరి సాగు చేస్తే నష్టాలు వస్తాయని కొంత మంది రైతులు వరి సాగు వదిలేశారు. ప్రస్తుతం కేసీ, కుందూ నదుల్లో, బోరుబావుల కింద సుమారు 70శాతం సాగు చేశారు. మండలంలో 10వేల ఎకరాల్లో వరి సాగైంది. ప్రస్తుతం వరి నూర్పిళ్లు మొదలయ్యాయి. దిగుబడులు కూడా ఆశాజన`కంగా ఉన్నాయి. ఎకరాకు 75 కేజీల బస్తాతో 35 బస్తాల దిగుబడి వస్తోంది. ధర కూడా ఆశాజనకంగా ఉండడంతో రైతులకు ఒకింత ఊరట లభించింది. ప్రస్తుతం ఎకరాకు 35 బస్తాల దిగుబడి రావడంతో ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కంటే రైతులకు ప్రైవేటు వ్యాపారస్థులే ఎక్కువ ధర చెల్లిస్తున్నారు. వంద కేజీల బస్తా ధరకు ప్రభుత్వం బీపీటీ 5204 రకానికి కామన్‌కు రూ.2040, గ్రేడ్ ఏ రకానికి రూ.2060 ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించింది. ప్రస్తుతం వ్యాపారస్థులు అంత కన్నా ఎక్కువ ధరకే కొనుగోలు చేస్తున్నారు. ప్రభుత్వానికి ధాన్యం సరఫరా చేయాలంటే సవాలక్ష నిబంధనలుంటాయి. ముందుగా వరి నూర్పిడి చేసిన తరువాత కొంత ధాన్యాన్ని శాంపిల్ చూపించాలి. అవి సక్రమంగా ఎండాయా? లేదా? తేమ శాతం పరిశీలిస్తారు. అనంతరం గోనెసంచులు రైతులే తెచ్చుకొని రైతు భరోసా కేంద్రాల వద్దకు వెళ్లాలి. ప్రస్తుతం రైతులకు ఆ పరిస్థితి లేదు. వ్యాపారులు పొలాల వద్దకు వెళ్లి క్వింటాళుకు రూ.2100తో కొనుగోలు చేస్తున్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కంటే సుమారు రూ.50 ఎక్కువ వస్తోంది. ఆరబెట్టడం, సంచుల బాధలు రైతులకు లేవు. ప్రభుత్వానికి ధాన్యం సరఫరా చేస్తే డబ్బులు ఎప్పుడు వస్తాయో తెలియదు. వ్యాపారులు అయితే పొలాలవద్దే డబ్బు చెల్లించి తీసుకెళ్తున్నారు. ఈ ఏడాది మంచి డిమాండ్ ఉంది. వ్యాపారులు ఎక్కువగా నిల్వ చేసేందుకు సిద్ధపడుతున్నారు. మండలంలో 3 రకాల వరి పంట పండిస్తారు. జిలకర, జగిత్యాల, ఎన్‌డీఎల్ఆర్ అనే రకాలు సాగు చేశారు. 3 రకాల పంటల దిగుబడులు కూడా ఆశాజనకంగా ఉన్నాయి. ఎకరాకు 35 బస్తాలు దిగుబడి వస్తుందని సుమారు రూ.55వేల నుంచి రూ.60వేల వరకు రైతులకు అందుతుంది. ఖర్చులు రూ.40వేలు ఎకరాకు పోయినా రూ.20వేలు మిగిలే అవకాశం ఉందది. ఏది ఏమైనా రైతులు భయం భయంగా వరి సాగు చేశారు. ప్రస్తుతం దిగుబడులు ఆశాజనకంగా ఉండడంతో లాభాలు చవిచూస్తున్నారు.

## ప్రతి పేద కుటుంబానికి జగనన్న సంక్షేమ పథకాలు

### ఉపముఖ్యమంత్రి అంజాద్ బాష

కడప, జనవరి 7 ప్రభాతవార్త :

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రతి పేద కుటుంబం నిన్నటికంటే నేడు నేటికంటే రేపు బాగుండేల నవరత్నాలతో నవ శకానికి నాంది పలికి, పేద బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధికి పనిచేస్తుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ అన్నారు. శనివారం సాయంత్రం నగరంలోని 42/2 వ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ చల్లా స్వప్న, ఇంచార్జి చల్లా రాజశేఖర్ ఆధ్వర్యంలో రవీంద్ర నగర్ సచివాలయం- 4 పరిధిలోని రవీంద్రనగర్ నబీకోట వద్ద గల పలు వీధులలో ని పలు ప్రాంతాలలో పర్యటన. 77 వ రోజున "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషాకు స్వాగతం పలికారు. అనంతరం ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా రవీంద్ర నగర్ సచివాలయం- 4 నబీకోటలోని కార్పొరేటర్ చల్లా స్వప్న, ఇంచార్జి చల్లా రాజశేఖర్ ఇంటి వద్ద నుండి "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్పొరేటర్ 42/2వ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ చల్లా స్వప్న, ఇంచార్జి చల్లా రాజశేఖర్‌ల ఆధ్వర్యంలో "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి... స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి.. ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి..



ప్రభుత్వ పథకాల లబ్దిదారులతో నేరుగా మాట్లాడారు. పథకాల లబ్ధి సమాచారంతో కూడిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన బుక్ లెట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రితో పాటు నగర 42, వ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ చల్లా స్వప్న, ఇంచార్జి చల్లా రాజశేఖర్, మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ సయ్యద్ ఇబ్రహీం మియా, కార్పొరేటర్లు షేక్ మహమ్మ షఫీ, బాల స్వామి రెడ్డి,నిరంజన్ రెడ్డి, వైకాపా నాయకులు అఫ్జల్ ఖాన్, డాక్టర్ సోహైల్ అహమ్మద్, ఎన్ఆర్ఐ తోట కృష్ణ, పసుపులేటి మనోజ్ కుమార్, నాయకురాళ్లు టి.వి.సుబ్బమ్మ, నరాయనమ్మ, వివిధ కార్పొరేషన్ ల ఛైర్మన్ లు, డైరెక్టర్లు, ఇతర నగర కార్పొరేటర్లు సభ్యులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సలహాదారులు కాదు.. స్వాహాదారులు

తులసిరెడ్డి విమర్శ

వార్త IVవ పేజీలో

## కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు సహకరించాలి

న్యాయమూర్తి కె.లత

వార్త IVవ పేజీలో

## ఎమ్మెల్యే చొరవతో రోడ్డు పనులు ప్రారంభం

కురబలకోట, జనవరి 7 ప్రభాతవార్త :



కురబలకోట మండలం కడప క్రాస్ లో బుడతరాళ్ళ హరిజనవాడపల్లెలో జరుగుతున్న రోడ్డు పనులను శనివారం మార్కెట్‌యార్డు ఛైర్మెన్ డిఆర్.ఉమాపతిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ హరిజనవాడ కు గత 50ఏళ్ళగా రోడ్డు మార్గం లేక ఇబ్బంది పడేవారన్నారు. తంబళ్ళపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డికి విన్నవించి ఆయన సహకారంతో రోడ్డు పనులు ప్రారంభించామన్నారు. ఇందులో భాగంగానే రోడ్డుపనులపై పరిశీలిం చేందుకు వచ్చినట్లు తెలిపారు. డిఆర్ ఉమాపతిరెడ్డితో పాటు విఆర్‌ఓలు వేణు గోపాల్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, భూదాతలు నాగప్ప, మల్లయ్య, నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ పోస్టులకు ధరఖాస్తు చేసుకోండి

రామసముద్రం, జనవరి 7 ప్రభాతవార్త:

అంగన్‌వాడీ పోస్టులకు ధరఖాస్తులు చేసుకోవాలని శనివారం సిడిపిఓ రాజేశ్వరీ తెలిపారు. పుంగనూరు పరిధిలోని ఐసిడిఎస్ రామసముద్రం మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలు మూడు, ఆయా పోస్టులు మూడు, నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తెలిపారు. అర్హులైన వారు ధరఖాస్తులుచేసుకోవచ్చునన్నారు. అభ్యర్థులు 21సంవత్సరాలనుంచి 35సంవత్సరాల లోపు ఉండాలని సూచించారు. ధరఖాస్తు ఫారాలను పుంగనూరు ఐసిడిఎస్ కార్యాలయంలో పొందాలన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు గుండ్లపల్లె 2, నారిగానిపల్లె 3, మాలేనత్తం ఓసి ఆయాలు రామసముద్రం మానేవారిపల్లె ఓసి, అరికెల ఓసి, ఆర్‌కమతంపల్లె బిసిలకు రిజర్వేషన్ల అన్నారు. ఈనెల 9నుంచి 13వ తేది సాయంత్రం లోపల ఐసిడిఎస్ పుంగనూరు కార్యాలయానికి ధరఖాస్తులను చేర్చాలని ఆమె తెలిపారు.

## ఆపరేటింగ్ సిస్టంలో లైమెక్స్ అగ్రగామి

### గెస్టులెక్చరర్ ఇందుప్రియ

కురబలకోట, జనవరి 7 ప్రభాతవార్త:



ఆపరేటింగ్ సిస్టంలో లైనెక్స్ అగ్రగామి అని ఇది ల్యాప్‌ట్యాప్ సాఫ్ట్‌వేర్స్, హార్డ్‌వేర్స్ స్పెషల్ కమ్యూనికేషన్స్‌కు అనుకూలంగా పనిచేస్తుందని గెస్టు లెక్చరర్ ఇందుప్రియ అన్నారు. శనివారం మిట్స్ కళాశాలలో సిఎస్‌టి విద్యార్థులకు లైనెక్స్ అండ్ డేటాస్‌పై ఆమె గెస్టు లెక్చరర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం లైనెక్స్ ఆపరేటింగ్ సిస్టంపై ఐటి కంపెనీలలో జరిగే డెవలెప్‌మెంటు, ఉద్యోగ అవకాశాల గురించి విద్యార్థులకు ఆమె వివరించారు. విద్యార్థులు కొనుగలు చేసే ప్రతి ల్యాప్‌ట్యాప్‌లో లైనెక్స్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలన్నారు. ఈ హార్డ్‌వేర్‌కు సరైన హార్డ్‌వేర్ డ్రైవ్‌లు అందుబాటులో లేకపోతే ల్యాప్‌టాప్ కొన్ని విధులు పని చేయ వన్నారు. ల్యాప్‌బ్యాటరీ దెబ్బతింటుందన్నారు. మనహార్డ్‌వేర్‌కు సరైన లైనెక్స్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలని కోరారు. విండోస్ వంటి ఇతర ఆపరేటింగ్ సిస్టమ్స్‌లో పోల్చితే ఎంతో సురక్షితమైందన్నారు. విద్యార్థులు దీనిపై అవగాహన పెంచుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో అలోమినేషన్ డాక్టర్ పరమేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఆర్థికంగా వెనుకబడిన లబ్దిదారులకు రుణ సౌకర్యం

కురబలకోట, జనవరి 7 ప్రభాతవార్త :



జగనన్న లేవుట్లలో పక్కాగృహాలు నిర్ణియిత గడువులోపు నిర్మించుకోవాలని ఎంపిపి దస్తగిరిసాబ్ అన్నారు. హౌసింగ్‌డే సందర్భంగా శనివారం ఎంపిపి, ఎంపిడిఓ దిలీప్‌కుమార్‌లు హౌసింగ్ ఏఈతో కలసి కడప క్రాస్‌లోని జగనన్న లేవుట్లను సందర్శించారు. ఈసందర్భంగా అక్కడి లబ్దిదారులతో సమావేశం నిర్వహించారు. ఆర్థికంగా వెనుకబడిన లబ్దిదారులకు మండల శ్రీశక్తి సంఘంచే ఎస్‌హెచ్‌జి గ్రూపుల్లో ఉన్న వారికి ఒకొక్కరికి రూ.25వేలు చొప్పున మంజూరు చేయిస్తామన్నారు. ఈరుణాలతో లబ్దిదారులు పక్కాగృహాలకు మోల్డింగ్ వేసుకొని ఉగాదిలోపు నిర్మాణాలు పూర్తి చేసి గృహప్రవేశాలు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల హౌసింగ్ ఏఈ వెంకటరెడ్డి, ఎంపిడిఓ దిలీఫ్‌కుమార్, పంచాయితీ కార్యదర్శి, హౌసింగ్ అసిస్టెంట్ లబ్దిదారులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యసేవలు అందించడమే లక్ష్యం

కేవి.పల్లె, జనవరి 7 ప్రభాతవార్తః



గ్రామీణ ప్రాంతాల్లో క్యాన్సర్, గర్భకోశ వంటి వ్యాధులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని పీలేరు మాజీ ఎమ్మెల్యే జీవి. శ్రీనాథరెడ్డి, ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గర్నిమిట్టలో క్యాన్సర్, గర్భకోశ వ్యాధులకు సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో ఇలాంటి వైద్యశిబిరం పెద్ద ఎత్తున నిర్వహించడం అభినందనీయమన్నారు. గ్రామీణ ప్రాంతంలో వైద్యశిబిరం నిర్వహించడం వల్ల పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని పేర్కొన్నారు. చుట్టు పక్కల గ్రామీణ ప్రాంతాల ప్రజలు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు గజ్జలశ్రుతి, ఎంపీపీ ఈశ్వరమ్మ, మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి యువజన కన్వీనర్ గజ్జల శీనురెడ్డి, సర్పంచి రమణమ్మ పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీసీతారాముల కళ్యాణం

వాల్మీకిపురం, జనవరి 7 ప్రభాతవార ః



స్థానిక శ్రీపట్టాభిరామాలయంలో శనివారం శ్రీరాముని జన్మనక్షత్రమైన పున ర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకుని శ్రీసీతారాముల కళ్యాణం అంగరంగం వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి సేవా కార్యక్రమాలు ప్రారంభమైయ్యాయి. అనంతరం స్వామి వారికి అర్చన, అభిషేకం, తోమాలసేవ కార్యక్రమాలతో విశేషాలంకరణలో ముస్తాబైన ఉత్సవమమూర్తులను మంగళ వాయిద్యాల నడుమ తిరుచిపై అధిరోహింపచేసి ఆస్థాన మండపంలో ముస్తాబైన పెళ్లి మండపంలోకి ఆశీనులను చేశారు. అనంతరం వేదపండితులు మంత్రోచ్చా రణల నడుమ శ్రీసీతారామ కళ్యాణం నిర్వహించారు. సాయంత్రం తిరుచి వాహనంపై శ్రీసీతారాముల వారిని అధిరోహించి వాల్మీకి క్షేత్రంలోని తిరుమాడ వీధుల్లో ఊరేగారు. కార్యక్రమంలో శ్రీసాలి గ్రామ శ్రీనివాసాచార్యులు ఆలయ అధికారి కష్ణమూర్తి, సిబ్బంది దుశ్యాంత్, భక్తులు పాల్గొన్నారు.

## పీఎం కిసాన్ ఈకేవైసీ తప్పనిసరి

### జిల్లా వ్యవసాయశాఖ అధికారిని ఉమామహేశ్వరమ్మ

వాల్మీకిపురం, జనవరి 7 ప్రభాతవార ః



ఈకేవైసీ చేసుకుంటేనే పీఎం కిసాన్ 13వ విడత నగదు రైతుల ఖాతాల్లో జమ అవుతుందని జిల్లా వ్యవసాయశాఖ అధికారిని ఉమామహేశ్వరమ్మ అన్నారు. శనివారం వాల్మీకిపురం-1 రైతు భరోసా కేంద్రంలో ఆకస్మికంగా తనిఖీ చేసి రైతుభరోసాకేంద్రంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు దగ్గరలోనే సీఎస్‌సీ సెంటర్లు, రైతు భరోసా కేంద్రాల్లో ఈకేవైసీ చేయించు కోవాలని సూచించారు. అలాగే ఈపంట నమోదు, రైతు భరోసా కేంద్రాలలో లభించే ఎరువుల లభ్యతపై సమీక్షించారు. ఈకార్యక్రమంలో ఏడీఏ వాణిశ్రీ, హేమలత, సిబ ంది నవీన్‌కుమార్, అనూష, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కనుమ పండుగకు స్థలం కేటాయంచాలి

పీలేరు, జనవరి 7 ప్రభాతవార్తః



పీలేరు పట్టణ ప్రజలు సంక్రాంతి సంబరాలలో భాగంగా కనుమ(పశువుల) పండుగ నిర్వహించుకోవాలని స్థలం కేటాయించాలని ఉత్సవ కమిటీ సభ్యులు బి.మనోహర, రమణ, కోరారు. శనివారం స్తానిక తహశీల్దారు రవికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా మదనపల్లె రోడ్డులోని ఒపట్టాభూమిలో కనుమ పండుగ నిర్వహించుకోవడం ఆనవాయితీగా వచ్చేదని అన్నారు. అయితే ఆస్థలంలో నిర్మాణాలుచేపట్టడంతో ప్రస్తుతం కనుమ పండుగ జరుపుకోవడానికి స్థల సమస్య ఏర్పడిందన్నారు. సమీపంలోని సర్వే నెంబరు 251లో ప్రభుత్వ భూమి ఉందని ఆస్థలంలో ప్రభుత్వ భూమి ఉందని అనుమతి ఇవ్వాలని కోరారు. స్పందించిన తహశీల్దారు పరిశీలించి అనుమతి ఇస్తామన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు వెంకటాచలపతి, శివకుమార్, శ్రీనివాసమూర్తి, సహదేవ పాల్గొన్నారు.

## కుమారుని పెళ్లికి హోమ్‌మంత్రిని ఆహ్వానించిన ఎమ్మెల్యే

పీలేరు, జనవరి 7 ప్రభాతవార్తః



తన కుమారుని పెళ్లికి తప్పకుండా రావాలని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలంగాణ స్టేట్ హోమ్‌మంత్రి మహమ్మద్ అలీని ఆహ్వానించారు. శనివారం తెలంగాణ హోం మంత్రిని మంత్రి అతిధిగహాల నందు కలిసి పుష్పగుచ్చం అందజేసి తమకుమారుడు చింతల సాయికష్ణారెడ్డి వివాహానికి విచ్చేయాలని ఆహ్వానించారు. తప్పకుండా వస్తామని పీలేరు ఎమ్మెల్యే చింతల రామ చంద్రారెడ్డికి తెలిపినట్లు సమాచారం.

## అంబేద్కర్ భవానికి స్థలం కేటాయించండి

పీలేరు, జనవరి 7 ప్రభాతవార్తః



అంబేద్కర్ భవనానికి స్థలం కేటాయించాలని పీలేరు ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర యంలో తహశీల్దారు రవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ పీలేరులో భూదాహానికి అంతులేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ భవనం నిర్మాణం కోసం జిల్లా మండల స్థాయి అధికారులకు గతంలో పలుమార్లు వినతిపత్రాలు సమర్పించామన్నారు. అయితే అనువుగాని చోట స్థలం కేటాయించడంతో నిర్మాణానికి నోచుకోలేదని ఆవేదన చెందారు. ఇది ఇలా ఉంటే పీలేరు మండలంలో ప్రభుత్వ భూమిని దురాక్రమణలో భాగంగా గూడరేవుపల్లె గ్రామం రెవెన్యూ దాఖల సర్వే నెంబరు 200-3లో 0.53 సెంట్లు భూమిని రెవెన్యూవారు స్వాధీనం చేసుకున్నారు. ఈభూమిని అంబేద్కర్ భవన నిర్మాణానికి కేటాయించాలని తహశీల్దారు రవిని కోరగా ఉన్నతాధికారులతో చర్చించి సహకరిస్తామన్నారు. కార్యక్రమంలో మాలమహానాడు కార్యదర్శి సుబాష్, గట్టప్ప, విజయ్‌కుమార్, తుమ్మల ధరణీకుమార్, ఆనంద్, బాలగంగాధర్, సాయి పాల్గొన్నారు.

## దళిత నాయకులను అవమానించిన డిప్యూటీ సీఎం

జమ్మలమడుగు, జనవరి 7, ప్రభాతవార్త:



తన సొంత నియోజకవర్గం కడప అయిన 42వ డివిజన్‌లో గడప గడపకు కార్యక్రమంలో ఈనెల 5వ తేదీ రద్దయిన పింఛన్ల గురించి మాజీ ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు మరియు మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా నాయకుడు రాజు మాదిగలు మాట్లాడారు. జిల్లాలో అన్ని విభాగాల పింఛన్లు 4వేలు తొలగించడం జరిగిందని వీటిని పునరుద్ధరించాలని కోరారు. ఈ విషయం అంజాద్‌బాషా ఆగ్రహానికి గురై ఎవడ్రా నువ్వు.. పోరా నువ్వు నీ అంతు చూస్తా! నీ కందువా కాలువలో పడేస్తా పోరా పో.. నీ దిక్కున్నచోట చెప్పుకో అని మాట్లాడడం దుర్మార్గమన్నారు. దళిత నాయకులపై ఇలాంటివి పునరావృతం కాకుండా ఉండాలంటే ఆయనపై ఎస్సీ ఎస్టీ యాక్ట్ కేసు నమోదు చేయాలని ఎంఎస్పీ జంగాల మునిస్వామి మాదిగ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ జమ్మలమడుగు మండల అధ్యక్షుడు చింతాకు రాముడు, జమ్మలమడుగు గౌరవాధ్యక్షులు గొనిగనూరు చెన్నప్ప, మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా సీనియర్ నాయకులు కోటసుబ్బయ్య, వెంకటసుబ్బయ్య, ఎంఆర్‌పీఎస్ జమ్మలమడుగు నియోజకవర్గం యువసేన అధ్యక్షులు ముద్దనూరు హరికృష్ణ, ఎంఎస్‌పీ నాయకులు హుసన్, ఓబులేసు, అంజనాపురం రామకృష్ణ, శేషు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడెడ్ కళాశాలల్లో నియామకాలు చేపట్టాలి

దువ్వూరు, జనవరి 7, ప్రభాతవార్త:



ప్రభుత్వం ఎయిడెడ్ కళాశాల్లో ఖాళీగా ఉన్న పోస్టుల నియామకాలు చేపట్టాలని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాసులురెడ్డి అన్నారు. దువ్వూరులోని డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాలలను ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా అధ్యాపకుల సమస్యలు తెలుసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరం ఆయన ఉపాధ్యాయులతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తం గా ఎయిడెడ్ కళాశాలల్లో పనిచేస్తున్న అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలని, నియామకాలు చేపట్టాలని న్యాయ స్థానం ఇచ్చిన తీర్పు అమలు చేయాలన్నారు. ఎయిడెడ్‌కు హెల్త్‌కార్డులు ఇవ్వాలని, 2004 తరువాత ఉద్యోగం చేసిన అధ్యాపకులకు పింఛను సౌకర్యం లేదని, ప్రస్తుతం ఉద్యోగులకు ఇస్తున్న పింఛను ఇవ్వాలన్నారు. ఎయిడెడ్ నుంచి ప్రభుత్వంలోకి విలీనం చేసిన ఉపాధ్యాయుల సమస్యలు, అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీవీఈవీ కార్యదర్శి కేశవరెడ్డి, రవికుమార్, సుబ్బరాయుడు, శ్రీలత, మల్లీశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

## జీవోనెంబర్-1 ప్రతిపక్షాలకేనా.. పాలకపక్షానికి వర్తించదా..!

కడప వైద్యవిభాగం, జనవరి 7, ప్రభాతవార్త:



జీవోనెంబర్-1 ప్రతిపక్షాలకేనా.. పాలకపక్షానికి వర్తించదా అని కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి అమీర్‌బాబు, టీడీపీ జిల్లా ప్రధానకార్యదర్శి వికాస్ హరికృష్ణలు అన్నారు. ఈ సందర్భంగా వారు కడప జిల్లా పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మంత్రులు, ఎమ్మెల్యేలు పెద్ద ఎత్తున ప్రచారాలు, ప్రసంగాలు చేస్తున్నా పోలీసులు వారికి స్వాగతం పలకడం ఏమిటనని ప్రశ్నించారు. ప్రతిపక్షాలకు జీవో నెంబర్ 1 వర్తించడం, పాలక పక్షాలకు వర్తించకపోవడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా ఇలాంటి బ్రిటీష్ చట్టాలను ఉపసంహరించుకోకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా మీడియా కోఆర్డినేటర్ జనార్ధన్, టీడీపీ పార్లమెంటు ఆర్గనైజింగ్ సెక్రటరీ రెడ్డయ్య యాదవ్, 11వ డివిజన్ నాయకులు రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడి పోస్టులకు దరకాస్తులు చేసుకోండి

పెద్దమండ్యం జనవరి 7 ప్రభాతవార్త

మండలంలో అంగన్‌వాడి పోస్టులకు దరకాస్తులు చేసుకోవాలని ఐసిడిఎస్ అధికారి నాగవేణి ఒకప్రకటనలో తెలిపారు. ఈ నెల13వ తేదీలోగా తంబళ్ళపల్లె ఐసిడిఎస్ కార్యాలయంలో అంద చేయాలన్నారు. పెద్దమండ్యం మండలంలో ఎన్‌వోపట్టె అంగన్‌వాడి వర్కర్‌ఎస్టీ1, బండ్రేవుబిసిడి1, బత్తినగారిపల్లె అంగన్‌వాడి హెల ర్1 ఎస్టీ, తుస్సా వారిపల్లె, ఎస్సీ 1, కుమ్మరపల్లె బిసిడి1 గుడిసెవారిపల్లె బిసిడి1పోస్టులు ఖాళీగాఉన్నాయి.ఆసక్తికల అర్హులైన అభ్యర్థులు దరకాస్తులు చేసుకోవాలని కోరారు.

## యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

పులివెందుల రూరల్, జనవరి 7, ప్రభాతవార్త :



యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని పులివెందుల స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సీఐ రామాంజనేయులు అన్నారు. పులివెందులలోని లయోలా డిగ్రీ కళాశాలలో శనివారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ రహిత ఏపీ నిర్మాణం కొరకు ఎస్‌ఈబీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాల ప్రభావంతో మత్తుకు బానిసై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఇటీవల కాలంలో ఇంజనీరు విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ కేసుల్లో నేరస్థులుగా మారి డబ్బుల కోసం నేరాలకు పాల్పడుతున్నారన్నారు. సత్ప్రవర్తన కలిగి ఉన్నత లక్ష్యాలను చేరుకుని తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని చెప్పారు. కార్యక్రమంలో జేఎన్ టీయూ, లయోలా డిగ్రీ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి పంపిణీ

పులివెందుల రూరల్, జనవరి 7, ప్రభాతవార్త :



సీఎం సహాయనిధి పేదలకు వరం అని పులివెందుల నియోజకవర్గ వైకాపా ఇన్‌ఛార్జి వైఎస్ భాస్కర్‌రెడ్డి అన్నారు. రోటరీపురానికి చెందిన అబ్దుల్ రషీద్ అనారోగ్యం కారణంగా ఆర్థిక ఇబ్బందుల విషయాన్ని బలిజ సంఘం అధ్యక్షుడు గూడూరు గురుప్రసాద్, బాబయ్యలు కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సీఎం సహాయ నిధి నుండి రూ.4.50లక్షలు మంజూరు చేయించారు. ఈ మొత్తానికి సంబంధించిన చెక్కును శనివారం వైఎస్ భాస్కర్‌రెడ్డి చేతుల మీద లబ్ధిదారునికి అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్‌రెడ్డి, సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు ఈశ్వరయ్య, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ హాఫీజ్, దేవాదాయ శాఖ మాజీ ఛైర్మన్ ఏర్వ వెంకట సుబ్బయ్య, కడియాల లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహ స్వామి వారికి వెండి కిరీటాలు వితరణ

గోపవరం,జనవరి 7 ప్రభాతవార్త;



మండలంలోని వలెరవారి పల్లె శివార్లలో వెలసిన మహిమాణ్విత శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకోవడంతోనే ఏర్పడిన చీడ పీడలు నివారించ బడుతున్నాయని భక్తులు ఆనందోత్సాహలను వ్యక్తం చేస్తోన్నారు, ప్రతి వారం ప్రత్యేక పూజాభిషేకాలు జరుగుతూ అందుబాటులో ఉన్న ఈ స్వామిని అదిక సంఖ్యలో భక్తులు ప్రతి నిత్యం దర్శించుకోంటున్నారు. ప్రతి శనివారం ఈ స్వామి దగ్గర ఛీడ పీడల నివారణార్థం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతున్నాయి. ప్రొద్దుటూరుకు చెందిన కీ,శే,లు నల్లబోతుల మురళీకృష్ణనాయుడు ధర్మపత్ని మంజులా కుమారుడు గౌతమ్ నాయుడు స్వామి వారికి అమ్మవారికి వెండి కిరీటాలు పాదుకలు హస్తాలు, ముమ్మడిరెడ్డి నాగేంద్రరెడ్డి ధర్మపత్ని విజయశాంతిలు వెండి షటారులను వితరణగా ఇచ్చారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మునిసిపాల్ వైస్ ఛైర్మెన్ రాచపూడి వెంకట సాయి, అమ్మవారిశాల ఛైర్మెన్ కెవి సుబ్బారావు, సుబ్బరాజ, యర్రంరెడ్డి, పరిసర గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు. కాగా వీడియో కాల్ ద్వారా సుదూర భక్తులు స్వామి కార్యక్రలను దరి ్శంచుకొన్నారు.

## విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించాలి

ముద్దనూరు జనవరి 7, ప్రభాతవార్త



విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, ముద్దనూరు ఎస్ఐ చంద్ర మోహన్ తెలిపారు. ముద్దనూరు పట్టణంలోని శ్రీ వివేక వర్ధని జూనియర్ కళాశాల లో, ఆ కళాశాల విద్యార్థులకు, చట్టాలపై అవగాహన కల్పించడం జరిగింది. జిల్లా ఎస్‌పి ఆదేశాల మేరకు చట్టాలపై అవగాహన కల్పించాలన్న ఎస్‌పి ఆదేశాను సారం ఇక్కడి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఇక్కడి మహిళా పోలీస్ మీనాక్షి చేపట్టారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన ఎస్ఐ చంద్ర మోహన్ విద్యార్థులకు చట్టాలపై అవగాహనను కల్పించిచారు. బాల్యవివాహాల నిషేదిత చట్టం, సీనియర్ సిటిజన్ చట్టం, మానవ అక్రమ రవాణా చట్టం, గృహహింస చట్టం, తదితర చట్టాలపై అవగాహన ను కల్పించడం జరిగింది.

## అధికారులు సహకరిస్తే అభివృద్ధి సాధ్యం : ఎమ్ఎస్ఓ

గోపవరం,జనవరి 7 ప్రభాతవార్త;



ఆయా శాఖాదికారులందరూ సహకరించినపుడే అభివృద్ధి సాధ్యం అవుతుందని మండల ప్రత్యేకాదికారి నాగరాజు అన్నారు. మండలంలోని బ్రాహ్మణ పల్లె సచివాలయంలో శనివారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. అక్కడ రికార్డులను తనికీ చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరి శుభ్రత, డ్రస్‌కోడ్,లాంటి అంశాలను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. జగనన్న లేవుడ్‌ను పరిశీలింరు.త్వరితగతిన గృహాలను పూర్తి చేయాలనా న్నరు.అనంతరం రచాయి పేట రైతు భరోసా భవన నిర్మాణాన్ని పరిశీలించారు. ఎస్ రామాపురంలోని అంగన్‌వాడీ కేద్రాన్ని, టి.సంద్రపల్లె సచివాలయాన్ని,పరిశీలించారు.అక్కడ జరుగు తున్న అభివృద్ధి కార్యక్రమాను తనికీ చేసారు. కార్యక్రమంలో ఎంపిడిఓ హరినారాయణ, ఎపిఎం శివప్రసాద్, హౌసిగ్ అదికారి సత్యనారాయణ, ఏపిఓ జయచంద్ర, కార్యదర్శులు వెంకట సుబ్బయ్య, నిఖిత, మోషయ్య, ఆయా కార్యాలయాల సిబ్బంది పాల్గోన్నారు.

## ప్రశ్నించే గొంతులను అణగొక్కేందుకే జీవో నెంబర్-1

కడప వైద్యవిభాగం, జనవరి 7, ప్రభాతవార్త:



ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతులను అణగదొక్కేందుకే జీవో నెంబర్-1 అని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డీవైఎఫ్ఐ) నగర కార్యదర్శి డి.ఎం.ఓబులేసు మండిపడ్డారు. స్థానిక పాత బస్టాండులోని డీవైఎఫ్ఐ కార్యాలయంలో ఆయన శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజ్యాంగ హక్కులను కాలరాస్తే జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి పుట్టగతులుండవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి కల్యాణ్, డీవైఎఫ్ఐ నగర ఉపాధ్యక్షులు వినోద్‌కుమార్, బ్రహ్మయ్య, నాయకులు రఘు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఇదీ.. అంగడివీధి దుస్థితి..

కడప కార్పొరేషన్, జనవరి 7, ప్రభాతవార్త:



బుగ్గ అగ్రహారం 17వ వార్డు పరిధిలోని 17/1 అంగడివీధిలోని ఉర్దూ స్కూల్ గల్లీలో గత 20 రోజులుగా మురికి కాలువ నిండి పొంగి పొర్లుతోంది. ఆ మురికి నీరు అంతా గృహాల ముంగిట చేరుతోంది. మురికి నీరు నిల్వ ఉండి దుర్గంధభరితంగా మారింది. తద్వారా దోమల ఆవాస కేంద్రంగా మారిందని స్థానిక నివాసులు బాధను వ్యక్తం చేశారు. చుట్టుపక్కల వారు ఇబ్బందలు పడుతున్నారు. గత 20 రోజులుగా సచివాలయ పరిధిలో అధికారులకు పలుమార్లు విన్నవించినా ప్రయోజనం లేదన్నారు. కాలువలో పూడిక తొలగించి శుభ్రం చేయాల్సిందిగా అధికారులను స్థానికులు కోరుతున్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలకు సిద్ధం కావాలి :ఏఐటీయూసీ

కడప వైద్యవిభాగం, జనవరి 7, ప్రభాతవార్త:



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సమస్యల పట్ల తీవ్రమైన నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రభుత్వాలపై పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐటీయూసీ కడప జిల్లా సమితి సమావేశంలో ఏఐటీయూసీ కడప జిల్లా అధ్యక్షుడు గుంటి వేణు గోపాల్, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసులు అన్నారు. ఈ సందర్భంగా వారు శనివారం వైఎస్‌ఆర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు ఏసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వం వచ్చాక సొంత నిర్ణయం తీసు కోవడం విడ్డూరమన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అందాలన్నారు. పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 1ని ఉపసంహరించుకోవాలని హెచ్చరిం చారు. రాష్ట్రంలో నెలా నెలా జీతాలు, పెన్షన్లు ఇవ్వలేని పరిస్థితిలో ఉందన్నారు. ఆశా, అంగన్‌వాడీ వర్కర్లకు, కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలన్నారు. సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ సెక్రటరీ వెంకట సుబ్బయ్య, కోశాధికారి కొండలరావు, సీపీఐ కడప జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, ఏఐటీయూసీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి నాగసుబ్బారెడ్డి, ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం రాష్ట్ర అధ్యక్షురాలు సుహాసిని, ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ అనుబంధం రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు మంజుల, బాదుల్లా, శ్రీరాములు, మద్దిలేటి, మస్తాన్, చాంద్‌బాషా, పిచ్చినేని సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు సుభిక్షంగా ఉంటేనే అన్ని వర్గాల అభివృద్ధి

తంబళ్లపల్లె, జనవరి 7, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె నియోజకవర్గం పచ్చని పంట సీమలతో కళకళలాడి రైతు సుభిక్షంగా ఉండి అన్ని వర్గాల ప్రజలు సుఖ శాంతులతో జీవించారని నేడు పరిస్థి తులు భిన్నంగా మారాయని చల్లపల్లి నరసింహా రెడ్డి గుర్తు చేశారు. శనివారం ఆయన మండలంలోని గంగిరెడ్డిపల్లె పంచాయతీలో ఆత్మీయ పలకరింపు యాత్రలో భాగంగా సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటి గడపకు వెళ్లి ఇంటిల్లిపాదిని ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. నేడు రైతులకు పంట పండించడానికి ఆర్థిక స్తోమత లేకపోవ డం పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకపోవడం ఈ సమస్యతో కూలీలు సైతం పనులు లేక పడే ఇబ్బందులు గమనించారు. రాబోయే రోజుల్లో అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడానికి ముందుంటానని మాటలు కాదు.. ప్రజలకు నిస్వార్థంగా నిజమైన సేవ చేసిన నాడే రాజకీయ నాయకులకు ప్రజల అండదండలుంటాయన్నారు. ఆయన వెంట నాయకులు రామస్వామిరెడ్డి, శంకర్‌రెడ్డి, గంగిరెడ్డి, పంచాయతీలోని నాయకులు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## సమావేశ మందిరానికి లక్ష విరాళం

పెద్దమండ్యం జనవరి 7 ప్రభాతవార్త



పెద్దమండ్యం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో సమావేశ మందిరం ఏర్పాటుకు పూర్వవిద్యార్థుల సహకారంతో నిర్మిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపద్యంలో శనివారం 1994-95 బ్యాచ్ విద్యార్థులు లక్షరూపాయల విరాళాన్ని హెచ్ఎం రామక్రిష్ణాకు అందించారు. ఇప్పటికే పనులు ప్రారంభించి పునాదులు పూర్తి కాగా మలిదశ పనులు జరుగుతున్నట్లు హెచ్ఎం తెలిపారు. పూర్వవిద్యార్థుల సహాయ సహకారాంతో పాఠశాల అభివృద్ధి జరగడం ఆన ందంగా ఉ ందని గ్రామస్తులు ప్రశంశలు కురిపిస్తున్నారు.

## బహిరంగ మద్యపాన సేవనం, హెల్మెట్ ధరించడంపై కౌన్సిలింగ్

టి.సుండుపల్లి.జనవరి 07 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని కూడలి వద్ద ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్‌దారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలల్లో ప్రాణాపాయం నుంచి బయటపడేందుకు హెల్మెట్ ఏవిధంగా ఉపయోగపడుతుందో వివరిస్తూ వాహనాలల్లో ప్రయాణించే వారు వాహన పత్రాలు తప్పక కలిగి ఉండాలని, రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని నిబంధనలు పాటించకపోతే చలానాలతో పాటు శిక్షార్హులవుతారని బహరింగ మద్యపానం సేవించే వారిపై కేసులు నమోదు చేశారు.

## అనీమియాపై అవగాహన సమావేశం

టి.సుండుపల్లి.జనవరి 07 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయం నందు అనీమియా అవగాహన సదస్సు నిర్వహించారు. సమావేశంలో రక్తహీనత నివారణకు మునగకాయలు, మునగఆకు, ఆకు కూరలు, గుడ్లు, పాలు ఎక్కువగా తినాలని చెప్పడం జరిగింది. మెడికల్ ఆఫీసర్‌లు శిక్షణ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్, సునీల నాయక్, వెలుగు ఏపిఎం శ్రీనివాస్, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ, ఆశావర్కర్‌లు, విఓఏలు, సమాఖ్య సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

## వ్యక్తి చేయూతనందించిన బీసీ సంఘం నేతలు

కడప కార్పొరేషన్, జనవరి 7, ప్రభాతవార్త:



రోడ్డు ప్రమాదానికి గురై కాలు పోగొట్టుకున్న సుబ్బరాయుడుకు రూ.15వేలు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ వెంకటేశ్వర్ శనివారం చేయూతను అందించారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తల లింగ మూర్తి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందు నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పల శివలు మాట్లాడుతూ కడప జిల్లా సి.కె.దిన్నె మండలం కృష్ణాపురానికి చెందిన ఎస్సీ సోదరుడు దొక్కు సుబ్బరాయుడు రోడ్డు ప్రమాదంలో గాయపడి ఒక కాలు మోకాలి వరకు తొలగించారని బాధను వ్యక్తం చేశారు. ఆయన త్వరగా కోలుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యోగ విభాగ అధ్యక్షులు నాగేశ్వర రావు, జిల్లా ఉపాధ్యక్షులు పస్తం అంజి, ఉపాధ్యాయులు రామాంజనేయులు పాల్గొన్నారు.

## యువతకు అవగాహన సదస్సు

కడప క్రైం, జనవరి 7, ప్రభాతవార్త:

జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు కడప టుటౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని రామకృష్ణ జూనియర్ కాలేజీ మైదానంలో యువతకు శనివారం టుటౌన్ ఎస్సై సంజీవరాయుడు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా అవగాహన కల్పించారు. లోన్ యాప్‌ల బారిన పడి మోసపోవద్దని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన సమాచారాన్ని పోలీసుశాఖకు అందించాలని ఆయన కోరారు.

## సీఎం ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకోవడం సరికాదు..

### - తెదేపా జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు

కడప వైద్యవిభాగం, జనవరి 7, ప్రభాతవార్త:



సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు బాధ్యత కలిగిన వ్యక్తిగా మరిచిపోయి ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటూ నేనేం చేసినా అమలు జరగాలి.. నాదే రాజ్యం.. నేనే రాజును అని రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నాడని తెదేపా కడప జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు తన కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జగన్‌రెడ్డి అధికారంలోకి ప్రజలు ఓట్లు ద్వారా రాలేదని ఓట్లేసి మిషన్లలో మోసం చేసి అధికారంలోకి వచ్చి ఇష్టం వచ్చినట్లు పరిపాలిస్తున్నాడని రాష్ట్ర చరిత్రలో ఈ విధమైన పాలన ఎప్పుడూ చూడలేదన్నారు. 30 సంవత్సరాల నుంచి వస్తున్న అవ్వాతాతల పింఛన్లు తొలగించడం అన్యాయమన్నారు. వివిధ రకాల ఆంక్షలు విధించి ప్రజల పాపం మూటకట్టుకుంటున్నాడని తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు.

## ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే చేతుల మీదుగా నూతన పింఛన్లు పంపిణీ



నూతన జేసీబీని ప్రారంభిస్తున్న దృశ్యం.పింఛన్లు అందజేస్తున్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే.

**బద్వేలు అర్బన్, జనవరి 07 ప్రభాతవార్త :**

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం అవ్వా, తాతలకు అందించే పింఛన్ మొత్తాన్ని విడతల వారీగా పెంచి పింఛన్లు అందిస్తూ అవ్వా, తాతల ముఖంలో ఆనందం చూడాలన్నదే ప్రధాన లక్ష్యంగా 2500 రూపాయలు నుండి 2750 రూపాయలకు పెంచినట్లు ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా॥ సుధ అన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నూతన జేసీబీని ప్రారంభించి, అనంతరం బద్వేలు మున్సిపాలిటీలో నూతనంగా మంజూరైన 168 సామాజిక పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో ఇచ్చిన నవరత్నాల పథకాలను మాట తప్పకుండా, మడమ తిప్పకుండా అనతి కాలంలోనే అమలుచేసి ప్రజలందరి ఆదరాభిమానాలు పొందారన్నారు. అనంతరం నూతనంగా మంజూరైన పలువురికి పింఛన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి, అడా ఛైర్మెన్ సింగసాని గురుమోహన్, స్టేట్ సివిల్ సప్లయ్స్ కార్పోరేషన్ డైరెక్టర్ గుర్రంపాటి సుందరరామి రెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మెన్లు గోపాలస్వామి, సాయికృష్ణ, మార్కెట్ యార్డు వైస్ ఛైర్మెన్ నాగం సుబ్బారెడ్డి, బంగారు శీనయ్య, నీటి సంఘం మాజీ అధ్యక్షులు సింగసాని శివయ్య, సింగసాని రాజేష్, మాజీ మార్కెట్ యార్డు వైస్ ఛైర్మెన్ కల్లూరు రమణారెడ్డి, యద్దారెడ్డి, వైసీపీ నాయకులు గానుగపెంట రమేష్ బాబు, బిజ్జం రమణ, తోటా నాగేశ్వరరావు, వాకమళ్ళ నారాయణ రెడ్డి, సరిటాల మౌలాలి, షఫి, కౌన్సిలర్ కృష్ణ, ఫ్రూట్స్ షఫి, చెన్నయ్య, వీరనారాయణరెడ్డి, మున్సిపల్ డిఈ సుమన్ రెడ్డి, ఏఈలు మరియు పలువురు వైకాపా నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కోదండరాముని సన్నిధిలో పెన్న సిమెంట్ ఆదినేతలు

**ఒంటిమిట్ట, జనవరి7,**



**ప్రభాతవార్త:**

స్దానిక కోదండరామాలయాన్ని పెన్న సిమెంట్ఆదినేతలు పెన్నవేణు గోపాల్‌రెడ్డి, పెన్న రమేష్‌రెడ్డి, లక్కిరెడ్డిపల్లి మాజీ ఎమ్మెల్యే రమేష్‌రెడ్డిలు సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వీణరాఘవాచార్యులు, శ్రావన్‌కుమార్, మనోజ్ కుమార్‌లు స్వాగతం పలికి ఆలయ మార్యదలు చేశారు. ఈసందర్భంగా వారు కోదండరాముని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం ఆలయ చరిత్ర గురించి అర్చకులు వివరించారు. తరువాత తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట ఎంపిపి గడ్డం జనార్ధన్‌రెడ్డి,సిఐ పురుషోత్తం రాజు,ఆల య ఆది కారులువెంకటేశయ్య, ధనుంజయులు, వైకాపా నాయకులు చాపల సుబ్బారెడ్డి, ఎంపిటిసి నారాయణరెడ్డి, వైకాపా యువ నాయకుడు సిగెబాస్కర్‌రెడ్డి ,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ ఆయా పోస్టులకు నోటిఫికేషన్

**బ్రహ్మంగారి మఠం, జనవరి 07 ప్రభాతవార్త :**



మండలంలో ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఖాళీగా ఉన్న అంగన్వాడీ పోస్టులు భర్తీ కొరకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన అంగన్వాడీ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని అంగన్వాడీ సూపర్‌వైజర్ చంద్రకళ పేర్కొన్నారు. అందులో భాగంగానే బ్రహ్మంగారి మఠం మండల పరిధిలో సోమిరెడ్డిపల్లె గ్రామం మెయిన్ (ఎస్సీ), ఆయా పోస్టులకు చౌదరివారిపల్లె (ఓసి), మదిరెడ్డిపల్లె (బిసి–సి) కేటగిరీల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని, ఈ దరఖాస్తులు జిల్లా కలెక్టర్ విజయరామరాజు ఆదేశాల మేరకు ప్రాజెక్టు డైరెక్టర్ యంయన్ నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ నెల 11 లోపల దరఖాస్తులు ఆయా ప్రాజెక్టు పరిధిలోని కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అంగన్వాడీ కార్యకర్తలుగా పనిచేసే వారు 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. అంగన్వాడీ సహాయకులకు 7వ తరగతి ఉతీర్ణులై ఉండాలన్నారు. అభ్యర్థులు 21 సంవత్సరాలు నిండి 35 ఏళ్ల లోపు వయసు ఉండాలన్నారు. ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదల నిబంధనల ప్రకారం రోల్ ఆఫ్ రిజర్వేషన్ చేయాలన్నారు. 12వ తేదీన రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు. ఆసక్తి గల అర్హులైన అభ్యర్ధులు దరఖాస్తుకు 10 శాతం ఉత్తీర్ణులై ధృవీకరణ పత్రం, కుల ధృవీకరణ నకలు కాపీలపై గెజిటెడ్ అధికారితో అటెస్టేషన్ చేయించి ప్రాజెక్టు కార్యాలయానికి సమర్పించి తగు రశీదు పొందవచ్చని అంగన్వాడీ సూపర్‌వైజర్ తెలిపారు.

## ఘనంగా కందుల రాజేశ్వరమ్మ 68వ జన్మదిన వేడుకలు



**కడప, జనవరి 7 ప్రభాతవార్త :**

కందుల విద్యాసంస్థల కోశాధికారి, కరస్పాండెంట్ శ్రీమతి కందుల రాజేశ్వరమ్మ 68వ జన్మదిన వేడుకలు కళాశాలలో నేడు 07.01.2023(శనివారం) ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను కళాశాల స్టూడెంట్స్ క్లబ్, కల్చరల్ విభాగం వారి సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థుల మధ్య ఓపెన్ ఆడిటోరియంలో ఘనంగా జరిపారు. ముందుగా కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థినీ, విద్యార్థులు మార్చ్ ఫాస్ట్ చేసి వారికి 68వ పుట్టినరోజు శుభాకాంక్షలతో స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థులచే సాంస్కృతిక నృత్యాలను తిలకించి సంతోషంగా వెలిబుచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవుని జీవితంలో ఏ వ్యక్తికైనా పుట్టినరోజు శుభాకాంక్షలు పొందడం ఎల్లప్పుడూ ప్రోత్సాహకరంగా ఉంటుందని తమ యొక్క శ్రేయోభిలాషులు సంతోషాన్ని ,దీర్ఘాయుష్షును కోరుకునే విధంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉంటారని హితువు పలికారు. అనంతరం కళాశాల పరివాహక ప్రాంతం ఎర్ర మాచపల్లిలోని ఆశ నిలయం వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని), కేఓఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ వెంకట శివారెడ్డి, సెక్రెటరీ లికిత రెడ్డి, కళాశాల ప్రధాన చార్యులు డాక్టర్ వివిఎస్ మూర్తి, వివిధ విభాగాల అధిపతులు, డీన్‌లు, స్టూడెంట్ క్లబ్ కోఆర్డినేటర్ లీనా రాస్తాపూర్, కల్చరల్ కమిటీ కోఆర్డినేటర్ వీర శంకర్, ఎన్ఎస్ఎస్ విభాగం కోఆర్డినేటర్ శ్రీ సురేష్ బాబు సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## అక్షర పాఠశాలల ముందస్తు సంక్రాంతి సంబరాలు



**చిట్వేలి, జనవరి 7 ప్రభాతవార్త**

చిట్వేలి మండల పరిధిలోని కెకె వడ్డిపల్లె గ్రామంలో నిర్మించబడిన అక్షర పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు శనివారం కరస్పాండెంట్ మల్లికార్జున, ప్రధానోపాధ్యాయురాలు ప్రవంతిల ఆధ్వర్యంలో సంక్రాంతి శోభ ఉట్టిపడేలా ఉపాధ్యాయులు, పిల్లలు పట్టు వస్త్రాలను ధరించి పండుగను నిర్వహించారు. భోగి మంటలు, చిన్నపిల్లలకు రేగిపండ్లు తలమీద పోసి భోగి ప్రత్యేకతను, పిండి వంటలతో కూడిన సహపంక్తి భోనాలతో సంక్రాంతి ప్రత్యేకతను, గొబ్బెమ్మలతో, రంగవల్లులతో, గాలిపటాలాలతో, హరిదాసు, కోడి పందేల, బసవన్నల వేషాలతో ఇలా పలు కార్యక్రమాలు పిల్లల చేత న్విహించి మకర సంక్రాంతి ప్రత్యేకతను పిల్లలకు తెలియపరిచారు. ఆట పాటలతో వేషాలు ధరించిన పిల్లలు సంక్రాంతి ప్రత్యేకతను చాటి చెప్పారు. పిల్లల తల్లిదండ్రులు ఆనంద పరవశులయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ చేతుల మీదుగా
# 'వార్త' క్యాలెండర్ ఆవిష్కరణ



వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి.

**బద్వేలు అర్బన్, జనవరి 07 ప్రభాతవార్త :**

మున్సిపాలిటీ కార్యాలయంలో ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి చేతుల మీదుగా 'వార్త' దినపత్రిక 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, అడా ఛైర్మెన్ సింగసాని గురుమోహన్, మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి, ఏపి సివిల్ సప్లయ్స్ కార్పోరేషన్ డైరెక్టర్ గుర్రంపాటి సుందరరామి రెడ్డి లు మాట్లాడుతూ ప్రజలకు మరియు అధికారులకు వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించే విధంగా కృషి చేస్తూ, నిజాన్ని నిక్కచ్చిగా వ్రాసే పత్రిక వార్త దినపత్రిక అని ప్రశంసించారు. 2023వ సంవత్సరంలో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని, అనంతరం వార్త దినపత్రిక యాజమాన్యం, సిబ్బందికి మరియు పాఠకులకు నూతన సంవత్సరం మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్త బద్వేలు స్టాఫ్ రిపోర్టర్ భూమిరెడ్డి వెంకటేశ్, బద్వేలు అర్బన్ రిపోర్టర్ వల్లంకొండు వెంకట రమణ, రూరల్ రిపోర్టర్ మౌలాలితో పాటు, మున్సిపల్ వైస్ ఛైర్మెన్లు యర్రగొల్ల గోపాలస్వామి, రాచపూడి సాయి కృష్ణ, మార్కెట్ యార్డు వైస్ ఛైర్మెన్ నాగం సుబ్బారెడ్డి, వైసీపీ నాయకులు, మండల బూత్ కన్వీనర్ బిజివేముల రామసుబ్బారెడ్డి, బిజ్జం రమణ, గానుగపెంట రమేష్ బాబు మరియు పలువురు వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు సహకరించాలి
### న్యాయమూర్తి కె.లత

**నందలూరు, జనవరి 7 ప్రభాతవార్త**



మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్, జూనియర్ న్యాయమూర్తి కె.లత ఆధ్వర్యంలో కోర్టు ఆవరణం నందు నందలూరు, పెనగలూరు, పుల్లంపేట పోలీసు అధికారులతో శనివారం క్రైమ్ మీటింగ్ నిర్వహించారు. ఇందులో భాగంగా ఫిబ్రవరి 11న జరిగే జాతీయ లోక్అదాలత్‌కు సంబంధించి రాజీపడదగిన క్రిమినల్ కేసులు పరిష్కరించాలని కోరారు. జాతీయ లోక్అదాలత్‌కు సంబంధించి ప్రతిరోజు ప్రీ లోక్అదాలత్ సిట్టింగ్స్ నిర్వహించబడుతుందని ఆమె అన్నారు. 2018 సంవత్సరం లోపు ఉండే క్రిమినల్ కేసులు త్వరితగతిన పరిష్కరించడానికి కృషి చేయాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో నందలూరు, పెనగలూరు, పుల్లంపేట పోలీసు అధికారులు, ఎస్ఇబి పోలీసులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## మేలుచేసిన,చేస్తాడనే నాయకున్నే ఎన్నుకొండి - రాచమల్లు

**రాజుపాళెం, జనవరి07, ప్రభాతవార్త.**

మాప్రభుత్వంలో, మననాయకుడు జగనన్న పాలనలో మీకు, కుటుంబంతో పాటు సమాజానకు మేలుచేసిన,చేస్తాడనే నమ్మకం మీకుఉంటేనే మాకు మా పార్టికి ఓటు వేయండి అని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి అన్నారు.మండల పరిధిలోని కొర్రపాడు గ్రామంలో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మూడవరోజు మాజీ మార్కెట్‌యార్డు వైస్ చేర్మెన్ డి.సూర్యనారాయణరెడ్డి అధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి పాల్గోని గడప గడపకు వెళ్ళి ప్రజలతో మాట్లాడుతూ వారి సమస్యలను తెలుసుకొని అదికారుతో మాట్లాడి అక్కడికి అక్కడే పరిష్కరించేవి అయితే పరిష్కరిస్తూ, మరికొన్ని ఎన్నిరోజుల్లో పూర్తి చూస్తారో అధికారులతోనే చెప్పిస్తూ, ఇ oకా అంచనాలు వేయవలసినవి అయితే అంచనా ఎంత అవుతుంది వాటికి నిధులు మంజూరు చేస్తా అంచనాలు తయారుచేసి మంజూరుకు పంపండని అధికారులకు తెలుపుతూ సమస్యలకు పరిష్కారం చూపుతూ ముందుకు సాగారు. ఆలయ విషయంలో చర్చించుకొని ఏమాత్రం అంచనాతో నిర్మించాలనకున్నారో తెలుపుతూ నావంతు సహకారం ఎంత ఆశిస్తున్నారో తెలుపండి సహాయం చేసానని అన్నారు. మేలు చేసిన,చేస్తాడనే నమ్మే మనందరి నాయకుడు జగనన్నను, ఆయన తరుపున ఎన్నికలలో పోటి చేసిన నాయకులను గెలిపించుకోవలసిన అవసరం ఎంతుందో బాగా ఆలోచించి ఓటు వేయాలని కోరారు.ఈకార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యురాలు అంజనీకుమారి, యంపిడిఓ సయ్యద్‌హుస్నీషా, మాజీ సర్పంచ్ డి.రంగారెడ్డి, కాటిగారి ప్రతాపరెడ్డి, నాగశేఖరరెడ్డి, చిన్నదస్తగిరిరెడ్డి, ముడియం సుబ్బారెడ్డి, శ్రీనివాసులరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, కొట్టాల రంగారెడ్డి, బల రామిరెడ్డి, గౌతంరెడ్డి,మధుసూధన్‌రెడ్డి,సచివాలయ అధికారులు,సిబ్బంది,వైసిపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## విద్యార్థులకు ట్యాబ్‌లపై తర్ఫీదు



**సంబేపల్లి.జనవరి 07 ప్రభాతవార్త**

సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఎనిమిదో తరగతి విద్యార్థులకు ఉపాధ్యాయులకు అందజేసిన ట్యాబ్‌లపై ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ట్యాబ్‌లను ఉపయోగించే విధానం, వాటి ప్రత్యేకతలు, ప్రాధాన్యత గురించి వివరించారు. ట్యాబ్‌లను ఉపయోగించేందుకు తీసుకోవాల్సిన చర్యలును సూచించారు. ట్యాబ్‌లను ఉపయోగించి తరగతి గదిలో ఫోటోలు తీయడం చేయరాదన్నారు. నిబంధనలు పాటించని విద్యార్థులు దగ్గర నుంచి ట్యాబ్‌లను స్వాదీనం చేసుకుంటామన్నారు.

## వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి
### ఎస్ఐ వెంకటశివకుమార్

**గాలివీడు.జనవరి 07 ప్రభాతవార్త**



ద్విచక్రవాహనంపై ప్రయాణం చేసేటప్పుడు ప్రతి ఒక్కరూ హెల్మెట్ దరించాలని ఎస్ఐ వెంకటశివకుమార్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని గుర్రాలమిట్ట వద్ద వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాపాయం నుంచి బయటపడేందుకు హెల్మెట్ ఏవిధంగా ఉపయోగపడుతుందో వాహనదారులుకు వివరించారు. వాహనాల్లో ప్రయాణించే వారు వాహన పత్రాలు తప్పకుండా కలిగి ఉండాలని, రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నిబందనలకు విరుద్దంగా ప్రవర్తిస్తే చలానాతో పాటు శిక్షార్హులవుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## హాస్టళ్లలో సంక్షేమం మరచిన జగన్ సర్కార్
### బిజెపి అసెంబ్లి ఇన్‌ఛార్జి పి.రమేష్‌నాయుడు

**రాజంపేట అర్బన్, జనవరి 7 ప్రభాతవార్త**



బిసి హాస్టల్‌లో మౌళిక వసతులు పరిశీలిస్తున్న బిజెపి అసెంబ్లి ఇన్‌ఛార్జి పి.రమేష్‌నాయుడు

సాంఘిక సంక్షేమశాఖ వసతి గృహాల్లో విద్యార్థులకు కనీస సౌకర్యాలు లేవని బిజెపి అసెంబ్లి ఇన్‌ఛార్జి పోతుగుంట రమేష్‌నాయుడు విమర్శించారు. శనివారం పట్టణంలోని బిసి హాస్టళ్లను పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్టళ్లలో తలుపులు, కిటికీలు కూడ సక్రమంగా లేవని విచారం వ్యక్తం చేశారు. కనీస రక్షణ కరవైందని ధ్వజమెత్తారు. హాస్టల్ పరికరాలు అధ్వాన్నంగా ఉన్నాయన్నారు. వాటి నిర్వహణకు కనీస నిధులు కూడ కేటాయించడంలేదని ధ్వజమెత్తారు. ఇలాంటి పరిస్థితుల్లో హాస్టళ్లకు విద్యార్థులు ఎలా వస్తారని ప్రశ్నించారు. కటికనేలపై విద్యార్థులు నిద్రించాల్సిన ఘోర పరిస్థితులు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పట్టుపోగుల ఆదినారాయణ, వేణుగోపాల్, సుభద్ర, సూర్యచంద్ర, జికె నాగరాజు, శ్రీహరిప్రసాద్, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రక్షణ రంగంలో సాంకేతికత ద్వారా వినూత్న కార్యక్రమాలు
### రక్షణశాఖ సీనియర్ టెక్నికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్.కృష్ణకుమార్

**రాజంపేట అర్బన్, జనవరి 7 ప్రభాతవార్త**



రక్షణ రంగంలో ఇటీవల కాలంలో సాంకేతికతను ఎక్కువగా వినియోగించి పలు కార్యక్రమాలను చేపడుతున్నామని డిఆర్‌డిఒ చెన్నై సీనియర్ టెక్నికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్ కృష్ణకుమార్ పేర్కొన్నారు. శనివారం స్థానిక అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పలు పరిశోధనలకు రక్షణశాఖ విధులను కూడ కేటాయిస్తుందన్నారు. డిఆర్‌డిఒ ఫండింగ్ ప్రాజెక్టులను వివరించారు. రక్షణశాఖలో నానో టెక్నాలజిని వినియోగిస్తున్నట్లు పేర్కొన్నారు. నానో టెక్నాలజి ద్వారా సైనికులకు దుస్తులను కూడ తయారు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అత్యాధునిక రోబోట్స్ ద్వారా దేశానికి ఉపయోగపడే విధానం గురించి వివరించారు. అధ్యాపకులతో మాట్లాడుతూ రీసెర్చ్‌ను ఎలా పెంపొందించాలో వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ, డీన్ డాక్టర్ శివరామిరెడ్డి, డాక్టర్ ఎల్.హరిక్రిష్ణ పాల్గొన్నారు.

## కోనరాజుపల్లెలో వైద్య సేవలు

**కాశినాయన, జనవరి 07 ప్రభాతవార్త :**

కోనరాజుపల్లె సచివాలయం నందు డా॥ రంగలక్ష్మీ ఆధ్వర్యంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ కార్యక్రమంలో భాగంగా 52 మందికి వైద్య సేవలందించి 6 మంది గర్భిణీ స్త్రీలకు, ఇద్దరు బాలింతలకు, ఇద్దరు చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు రక్త హీనత కలిగిన వారికి ఐరన్, క్యాల్షియం మాత్రలను అందించి, షుగర్, బీపి, ఆస్తమా, చర్మ వ్యాధులు, గ్యాస్ ట్రబుల్, జలుబు, దగ్గు, జ్వరం ఉన్నవారికి మందులను అందించారు. దీర్ఘకాలిక జబ్బులతో బాధపడుతున్న వారికి, ఆరోగ్య చికిత్సలు పొందుతున్న వారి ఇంటి వద్దనే వారికి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా డా॥ రంగలక్ష్మీ మాట్లాడుతూ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలలో చిన్న పిల్లలకు పౌష్టికాహారం ఎలా ఇస్తున్నారు, పరిశుభ్రత ఎలా ఉంది, అంగన్వాడీ కేంద్రం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఏఎన్ఎం లక్ష్మీదేవి, 104 సిబ్బంది పద్మజ, రవి, ఆశా కార్యకర్తలు ఉదయలక్ష్మీ, సుబ్బమ్మ, కోనరాజుపల్లె, కె.ఎన్.కొట్టాలు, బసనపల్లె గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గృహనిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**వేంపల్లె, జనవరి 7, ప్రభాతవార్త :**



మాట్లాడుతున్న ఎంపీపీ లక్ష్మిగాయత్రి

వేంపల్లె మండలంలో జరుగుతున్న గృహనిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఎంపీపీ లక్ష్మిగాయత్రి సూచించారు. వేంపల్లె ఎంపీడీవో కార్యాలయంలో శనివారం సచివాలయం వారిగా గృహనిర్మాణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాఎంపీపీ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని విధాలుగా లబ్ధిదారులకు మౌలిక వసతులు కల్పిస్తున్నారని తెలిపారు. వచ్చే జులై నాటికి లబ్ధిదారులంతా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రవీంద్రనాథ్‌రెడ్డి, తహసీల్దారు చంద్రశేఖర్‌రెడ్డి, హౌసింగ్ ఏఈ సుకుమార్‌రెడ్డి, ఎంపీడీవో మల్లికార్జునరెడ్డి, మండల శాఖ అధికారులు, ఎంపీటీసీలు మణిగోపాల్‌రెడ్డి, రాజ్‌కుమార్, సర్పంచులు, వార్డు మెంబర్లు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## సలహాదారులు కాదు.. స్వాహాదారులు
### తులసిరెడ్డి విమర్శ



**వేంపల్లె, జనవరి 7, ప్రభాతవార్త :**

వైకాపా ప్రభుత్వం ఒకవైపు ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నప్పటికీ మరొకవైపు లెక్కకు మించి సలహాదాఉలను నియమిస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం గర్హనీయమని ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి వైకాపా ప్రభుత్వంపై ఒక ప్రకటనలో తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆర్థిక సంక్షోభం కారణంగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇవ్వడం లేదన్నారు. విశ్రాంత ఉద్యోగులకు సకాలంలో పింఛన్లు, కాంట్రాక్టర్లకు, సరుకుల సరఫరాదారులకు పెండింగ్ బిల్లులు చెల్లించడం లేదని, రైతులకు సకాలంలో ధాన్యం సేకరణ డబ్బులు ఇవ్వడం లేదన్నారు. ఈ పరిస్థితుల్లో ఒక్కొక్క సలహాదారునికి నెలకు రూ.5లక్షలు ఖర్చు చేయడం, ఇబ్బడిముబ్బడిగా సలహాదారులను నియమిస్తూ ప్రభుత్వ ధనం ఖర్చు చేయడం చేయడం తగదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో బిల్లులు చెల్లించని కారణంగా కొందరు కాంట్రాక్టర్లు దొంగలుగా మారారన్నారు. పెన్షనర్లకు సకాలంలో పింఛన్లు ఇవ్వకుండా వీరిని రాష్ట్ర ప్రభుత్వం పిక్‌పాకెటర్లుగా తయారు చేస్తుందేమోనని శుక్రవారం హైకోర్టు వ్యాఖ్యానించిందన్నారు. ఎస్సీ కార్పొరేషన్ నిధులను నవరత్నాలకు కానీ, ఇతర పథకాలకు కానీ మళ్లించకూడదని హైకోర్టు వ్యాఖ్యానించిందన్నారు. నైతిక విలువలు పాటించి జగన్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

## ప్రేమాలయంలో వృద్దులకు అన్నదానం

**రామాపురం.జనవరి 07 ప్రభాతవార్త**



లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి ఆధ్వర్యంలో డి.వి.రమణ (ఎస్‌బిఐ మేనేజర్) 22వ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు డి.వంశీకృష్ణ ఆర్థిక సౌజన్యంతో స్థానిక బండపల్లి ప్రేమాలయం వృద్ధాశ్రమం నందు శనివారం అన్నదానం చేయడం జరిగిందని అధ్యక్షులు లయన్ షేక్ మహమ్మద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే ఎన్నో సేవా కార్యక్రమాలు మా లయన్స్ క్లబ్ ఆప్ రాయచోటి టౌన్ ద్వారా నిర్వహిస్తున్నామని పేద ప్రజలకు సహాయం చేసే అవకాశం కలగడం భగవంతుడు మానవులకు ఇచ్చిన గొప్పవరమన్నారు. అనంతరం దాత వంశీకృష్ణ మాట్లాడుతూ మా తండ్రి డివి రమణ వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థంగా ఆశ్రమంలో అన్నదానం చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం మేనేజర్ సుబ్బయ్య మాట్లాడుతు లయన్స్ క్లబ్ ఆఫ్‌రాయచోటి వారు దాతల సహకారంతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని రాబోవు రోజులలో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని ప్రజలకు ఉపయోపడే కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షిం చారు. దాత కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో లయన్ వెంకటచలపతి, నందిని ట్రావెల్స్ వినోద్‌కుమార్‌నాయక్, దాత కుటుంబ సభ్యులు డి.రాజేశ్వరి, నాగజ్యోతి, సరోజమ్మ, శివమ్మ, కుమారి, జాన్, భారతి, వెంకటకృష్ణ, సాకేత్, దేవకృతిక, ప్రేమాలయం సిబ్బంది

## హెల్మెట్ ధరించుకో ప్రాణాలు కాపాడుకో

**రామాపురం.జనవరి 07 ప్రభాతవార్త**



ద్విచక్రవాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని లక్కిరెడ్డిపల్లి సిఐ వరప్రసాద్ తెలిపారు. కడప రాయచోటి ప్రధాన రహదారిలో ఉన్న మండల కేంద్రమయిన రామాపురంలో ద్విచక్రవాహనదారులకు పలు సూచనలు సలహాలు అందించారు. హెల్మెట్ ధరించి వాహనం నడిపితే ఎలాంటి ప్రమాదాలు జరిగినా మనకు మనం రక్షించుకోవచ్చని ఆయన అన్నారు. ఆటోలు మిగతా వాహనాలు వారు తప్పకుండా డ్రైవింగ్ లైసెన్స్ దగ్గర ఉంచుకోవాలని అలాగే వాహనానికి సంబందించి రిజి స్ట్రేషన్ పేపర్లు దగ్గర ఉంచుకోవాలన్నారు. ఎక్కువ స్పీడ్‌తో వాహనాలు నడపకూడదని మద్యం సేవించి వాహనాలు నడపరాదని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ రహదారిలో సూచించన నిబందనలు ప్రకారం వాహనాలు నడపాలని చెప్పారు.

## సౌమ్యనాథస్వామిని దర్శించుకొన్న పెన్నా వేణుగోపాల్‌రెడ్డి

**నందలూరు, జనవరి 7 ప్రభాతవార్త**

నందలూరు మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీసౌమ్యనాథస్వామి ఆలయానికి పెనా న్న సిమెంట్ అధినేత వేణుగోపాల్‌రెడ్డి శనివారం రావడం జరిగింది. ఆయన రాక సందర్భంగా మండల ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి, ఆలయ పూజారులతో కలిసి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేణుగోపాల్‌రెడ్డికి ఎంపిపి శాలువాతో సత్కరించి స్వామివారి చిత్రపటాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు నడివీధి సుధాకర్, తుమ్మల శ్రీధర్‌గౌడ్, హిమగిరినాధ్, ధనుంజయ్యనాయుడు, ఆలయ ఇన్‌స్పెక్టర్ దిలీప్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

